

రెండు మహానగరాలు
రూ॥250/-
పేజీలు:245
నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★



ఒకే నంబర్‌తో పోలీసు, ఫైర్, అంబులెన్స్ సేవలు 12

23వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆటో డ్రైవర్ల నిరవధిక సమ్మె 03

బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్తా... 07



సంపుటి 09, సంచిక: 247 | గురువారం | 06-08-2026 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


మోదీ వీడియో తొలగింపుపై

## జుకర్‌బర్గ్ క్షమాపణలు



**న్యూఢిల్లీ :** దేశంలో ఇటీవల చోటుచేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టు తొలగింపు వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, మెటా సంస్థ మధ్య కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ చిన్నారుల లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్ (సిఎస్ఎఎం), డీప్‌ఫేక్‌లు, అలాగే ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లపై క్షమాపణలు తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మెటా గ్లోబల్ బృందం బుధవారం కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఆ సమావేశంలో మెటా బృందానికి భారత చట్టాల ప్రకారం సోషల్ మీడియా సంస్థల బాధ్యతలను స్పష్టంగా వివరించారు. కంటెంట్‌ను ఎవరికీ చూపించాలనే విషయంలో మెటా స్వయంగా నిర్ణయాలు తీసుకుంటున్నందున, తమను పూర్తిగా ఇంటర్మీడియరీగా పరిగణించలేమని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో సమాచార సాంకేతిక చట్టంలోని 'సేఫ్ హార్బర్' రక్షణ వర్తించదని కూడా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సమావేశంలో మెటా ప్రతినిధులు కొన్ని రకాల కంటెంట్‌ను ప్రోత్సహించేందుకు భారీగా నిధులు ఖర్చు చేసిన విషయాన్ని అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాంటి చర్యలపై విచారం వ్యక్తం చేస్తూ, జరిగిన పొరపాట్లకు క్షమాపణలు తరువాయి 8లో

తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపునకు

# అనుమతులు ఇప్పించండి

తెలంగాణ-మహారాష్ట్ర మధ్య సమావేశం ఏర్పాటు చేయండి

- జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి
- చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపిన కేంద్ర మంత్రి
- పాలమూరు – రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మసాగర్ ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయండి
- పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు సిఎం విజ్ఞప్తి



ప్రజాపక్షం/హైదరాబాద్

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి నిర్మాణాలు, పర్యావరణ అనుమతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు, పాలమూరు–రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని సిఎం వివరించారు. జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో ఆయన కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర సాగునీటి మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్ శక్తికి పంపిన లేఖ విషయాన్ని ముఖ్యమంత్రి జలశక్తి మంత్రితో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో తరువాయి 8లో

# 'బద్లావ్ జరూరి హై'

- నేటి నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పాదయాత్ర
- యువత, విద్యార్థులు, కార్మికులు, రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం
- ఇంటింటి ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే యాత్రలు




ప్రజాపక్షం/హైదరాబాద్

గత 12 ఏళ్ల బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఈ నెల 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పాదయాత్రలను నిర్వహించనుంది. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు "ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి. సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలి. ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలి. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి. మహిళా రిజర్వేషన్ను తక్షణం అమలు చేయాలి. కార్మికుల హక్కులను పరిరక్షించాలి. బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. దళిత, ఆదివాసీలపై అకృత్యాలను, దాడులను నిలిపివేయాలి" అనే ప్రధాన డిమాండ్లతో పాదయాత్రలు, ఇంటింటి ప్రచార కార్యక్రమాల ద్వారా సిపిఐ శ్రేణులు ప్రజలను చైతన్యవంతం చేయనున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం, పట్టణం, నగరానికి ఐక్యత, న్యాయం, ప్రజాస్వామ్యం పరిరక్షణ సందేశాన్ని చేరవేయనున్నారు. సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరగనున్న 'బద్లావ్ జరూరీ హై' (మార్పు అత్యవసరం) మహా ప్రదర్శనతో పాదయాత్రలు ముగుస్తాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ పాదయాత్రలను, సెప్టెంబర్ 1న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. ఈ పాదయాత్రలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని ఏడూళ్ల బయ్యారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నరసింహా ప్రారంభించనున్నారు.



నిషేధిత జాబితాలో ప్రైవేట్ భూములు

# ప్రచారం అవాస్తవం

- ఒక సెంటు భూమిని కూడా '22ఏ' నిషేధిత జాబితాలో చేర్చలేదు
- పేదలకు, నిజమైన భూ హక్కుదారులకు అన్యాయం జరగకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టీకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, నిజమైన భూహక్కుదారునికి అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం తమ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని వివరించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో 'క్యూర్' పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, తరువాయి 8లో

కెమికల్ ఫ్యాక్టరీలో విషవాయువు లీక్

# ముగ్గురు కార్మికులు మృతి

మరో ఇద్దరికి తీవ్ర అస్వస్థత

నారాయణపేట్ జిల్లా కృష్ణ మండల శివారులో ఘటన



ప్రజాపక్షం/కృష్ణ

నారాయణపేట్ జిల్లా కృష్ణ మండల సరిహద్దులోని కడెచుర్ బాడియల్ ప్రాంతంలో ఉన్న సిఐఎల్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కెమికల్ కంపెనీలో బుధవారం తెల్లవారుజామున విషవాయుపు లీకైంది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పనులు జరుగుతుండగా అకస్మాత్తుగా గ్యాస్ లీక్ కావడంతో కార్మికులు ఊపిరాడక కుప్పకూలిపోయారు. దీంతో అల్లంపల్లి గ్రామానికి చెందిన గణేష్ (20), బీహార్ రాష్ట్రానికి చెందిన విక్రమ్ సింగ్ (36), నిరంజన్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాకు చెందిన హేమంత్, శివకుమార్, అస్వస్థతకు గురవడంతో వారిని వెంటనే కర్ణాటకలోని రాయచూరు జిల్లా రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స తరువాయి 8లో

# 'సజావుగా సభ'కు సహకరించండి

రాహుల్‌గాంధీతో కిరణ్ రిజిజు భేటీ

డీలిమిటేషన్, ఎఫ్‌సిఆర్‌ఎ బిల్లులపై చర్చించినట్లు వర్గాల వెల్లడి


పార్లమెంట్ ప్రత్యేక భేటీపై ఊహాగానాలు




**న్యూఢిల్లీ :** పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించే ప్రయత్నంలో భాగంగా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కలిశారు. వర్షాకాల సమావేశాల మిగిలిన కాలంలో సభ సజావుగా సాగేందుకు సహకారం కోరడంతో పాటు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ బిల్లులను తరువాయి 8లో

# అవే నిరసనలు, అదే తీరు...

పార్లమెంట్ ఉభయసభల్లో ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలు



**న్యూఢిల్లీ :** కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు రావాలని ఉభయసభల్లో ప్రతిపక్ష ఎంపిలు పట్టుబట్టాయి. విద్యార్థులు, యువతపై పోలీసుల అమానుష చర్యలపై సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. నినాదాలతో లోక్‌సభ, రాజ్యసభను విపక్ష ఎంపిలు మారుమోగించారు. దీంతో సభా కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ఉభయలభల్లో మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పర్వం కొనసాగింది. తిరిగి లోక్‌సభ సమావేశం కాగానే ప్రతిపక్షాల నిరసనల కొనసాగించగా, వాటిమధ్యే డిజిటల్, వర్చువల్ రికార్డులను కోర్టులలో ఆమోదయోగ్యమైన సాక్ష్యంగా చేర్చే బిల్లు ఆమోదం పొందింది. అంతకు ముందు బ్యాంకర్స్ బుక్స్ ఎవిడెన్స్ యాక్ట్, 2026పై చర్చించాలన్న సభాపతి విజ్ఞప్తిని పట్టించుకోకుండా ప్రతిపక్ష సభ్యులు తమ నినాదాలను కొనసాగించారు. ఆటంకాలు కొనసాగుతుండటంతో, ఎలాంటి చర్చ లేకుండానే బిల్లును ఓటింగ్‌కు పెట్టగా, అది మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. నిరంతర నినాదాలపై స్పందిస్తూ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, కాంగ్రెస్ నాయకుడు కెసి వేణుగోపాల్ మంచి వ్యక్తి అయినప్పటికీ, ఆయన తన పార్టీ ఎంపిలను నియంత్రించలేకపోయారన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, సమాజ్‌వాదీ పార్టీలు శ్రీరామునికి వ్యతిరేకంగా తరువాయి 8లో



# 'ప్రెషర్ గ్రూపు'గా పనిచేస్తాం

జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనకు మద్దతు

సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటన

**ఛత్రపతి సంభాజీనగర్ :** ప్రస్తుతానికి యువజన ఉద్యమం సంస్థాగత జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే ప్రెషర్ గ్రూపుగా పనిచేస్తుందని కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) పేర్కొంది. జార్ఖండ్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే బుధవారం ప్రకటించారు. మహారాష్ట్రలోని తన స్వస్థలనమైన ఛత్రపతి సంభాజీనగర్‌లో సిజెపి కోర్ టీమ్ సమావేశానికి ముందు విలేకరులతో మాట్లాడారు. జార్ఖండ్‌లోని రాంచీలో ఉన్న జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో జులై 29 నుండి నిరవధిక నిరసన చేపడుతున్న ఉద్యోగార్థులకు మద్దతుగా సిజెపి సభ్యులు అక్కడికి వెళ్తారని దీప్కే చెప్పారు. న్యాయవ్యవస్థ, రాజకీయాలు, మీడియా, ఎన్నికల సంఘంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందని, తమ ఉద్యమానికి దేశవ్యాప్త మద్దతు లభించిందన్నారు. ఉద్యమం విస్తరించిన కొద్దీ, మద్దతు కేవలం విద్యాపరమైన సమస్యలకే పరిమితం కాకుండా, ఈ వ్యవస్థల పనితీరుకు కూడా విస్తరించిందని, అందుకే, ఈ వ్యవస్థలలో జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే శక్తి అవసరమని దీప్కే అన్నారు. జెపిఎస్‌సి, తరువాయి 12లో

# సంతకాలు ఫోర్జరీ

- పోలీసులకు హైడ్రా ఫిర్యాదు
- 52 కళాశాలలపై కేసులు

ప్రజాపక్షం/హైదరాబాద్

నకిలీ అగ్నిమాపక ఎన్‌ఒసిల అంశాన్ని హైడ్రా సీరియస్‌గా పరిగణించింది. ఈ విషయంలో హైదరాబాద్‌లోని లేక్‌వ్యూ పోలీస్‌స్టేషన్‌లో హైడ్రా ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు మొత్తంగా 52 కళాశాలలపైన పోలీసులు కేసు నమోదు చేశారు. సంతకాలను ఫోర్జరీ చేసినట్టు అనుమానిస్తున్న పత్రాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. నకిలీ ఎన్‌ఒసిలను సమర్పించిన ఆయా జూనియర్ కళాశాలలపైన చర్యలు తీసుకోవాలని ఇంటర్‌మీడియట్ బోర్డుకు హైడ్రా సూచించింది. కళాశాలలు సమర్పించిన మరిన్ని ఎన్‌ఒసిల పత్రాలను హైడ్రా పరిశీలిస్తోంది. ఈ విషయమై ఇది వరకే ఇంటర్‌మీడియట్ బోర్డుకు సమర్పించిన 'కళాశాలల ఎన్‌ఒసి' పత్రాలను పరిశీలించిన హైడ్రా, అందులో తరువాయి 12లో

నిరసనల సమయంలో...

# సంయమనం పాటించాలి

భద్రతా సిబ్బందికి సుప్రీంకోర్టు హితవు



**న్యూఢిల్లీ :** నిరసనల సమయంలో చట్టం అమలు చేసే భద్రతా సిబ్బంది సంయమనం పాటించాల్సిన అవసరాన్ని సుప్రీంకోర్టు నొక్కిచెప్పింది. యువతను శాంతింపచేయాలని హితవు పలికింది. హింసను ప్రేరేపించారన్న ఆరోపణలపై జులై 20 'సంసద్ చలో' మార్చ్ నిర్వాహకులపై చర్య తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణకు అంగీకరిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం, ఒక రిటైర్డ్ వైమానిక దళ అధికారి దాఖలు చేసిన పిటిషన్‌ను ఇదే తరహాలో ఉన్న మరో పిటిషన్‌తో ట్యాగ్ చేసింది. పిటిషనర్ మహేష్ కుమార్ సోలంకి తరపున హాజరైన అడ్వకేట్ రిజ్వాన్ అహ్మద్ తన వాదన వినిపిస్తూ '15 రోజులు గడిచిపోయాయి. నిర్వాహకుల జవాబుదారీతనం సంగతి ఏమిటి?. వారు ఒక ఛానల్ నుంచి మరొక ఛానల్‌కు వెళ్తూ రెచ్చగొట్టే ప్రకటనలు ఇస్తున్నారు. అంతేకాకుండా అగ్నిజ్వాలలను ఆర్పివేయడానికి నిరాకరిస్తున్నారు' అని ధర్మాసనానికి నివేదించారు. రాజస్థాన్‌లో ఇటీవల చోటుచేసుకున్న శాంతిభద్రతల ఘటనను ఆయన ప్రస్తావిస్తూ 'నిరసనకారులకు అనుకూలంగా ప్రభుత్వాలు అతిగా స్పందించకూడదు' అని ఆయన తరువాయి 12లో